# లోడెడ్ గన్



ఆఫీస్ నుండి ఇంటికి వచ్చీరాగానే భార్య తనచెవిలో చేసిన 'గుసగుస'ల కర్థం బోధపడగానే అభిలాష్‌కి చెప్పలేని సంతోషంకలిగింది. మెరిసేకళ్లతో భార్యను చూస్తూ"నిజం?" అనడిగాడు.

"ఊఁ.. డాక్టర్ కన్‌ఫర్మ్ చేసేసిందివాళ. అప్పుడే మూడు నెలలు నిండాయి కూడా" సిగ్గు విరుల దొంతరల్లోంచి చెప్పిందామె. ఆ రోజు ఆఫీస్‌లో జరిగిన సంగతీ, దాని తాలూకు దిగులూ కాసేపు మర్చిపోయాడు అభిలాష్. భార్యను రెండు చేతుల్తోనూ ఎత్తేసి "హాస్పిటల్‌కి నన్నూ తీసుకెళ్లుంటే డాక్టర్ చేసే ఆ 'గైనకాలజిక్ టెస్ట్స్' ఏవో నేర్చుకుని నెక్స్ టైమ్ కన్‌ఫర్మేషన్ కూడా నేనే చేసేవాణ్నిగా.." అనంటుంటే - సిగ్గుతో ఎర్రబడ్డ ముఖాన్ని అతని గుండెల్లో దాచుకుందామె. "అయామ్ సో హేపీ డాళింగ్... అయ్ లవ్ యు... అయ్ లవ్ యు మోర్ దేన్ ఎస్టర్‌డే... అండ్ లెస్ దేన్ టుమారో" అతని పెదవులు... ఆరాధనగా భార్య చెవిలో గొణిగాయి!

* * *

ఆ రాత్రి....

పెళ్ళై ఏడాది తిరక్కుండానే, 'అమ్మానాన్న'లమవుతున్నాం అన్న థ్రిల్‌ని ఆ దంపతులిద్దరూ యుఫోం పరుపుల మీద యథేచ్ఛగా 'సెలెబ్రేట్' చేసుకుంటున్న సమయం! రసోత్సవాల రాపిడుల్లో, చెదిరిన ముంగురులు భార్య నుదుటి మీద అస్తవ్యస్తంగా పడుతుంటే.. వాటిని మునివేళ్లతో మృదువుగా సరిచేస్తూ..చెప్పాడామెకు-

"నువ్వేమో నాకింత 'తీపి కబురు' వినిపిస్తే ప్రతిగా నీకొక బాడ్ న్యూస్ కావ్యా". కొంచెం కలవరపాటుగా భర్తవంక చూసిందామె.

"మా కంపెనీలో కంప్యూటర్స్ ప్రవేశపెడ్తున్నారని చెప్పాను కదా. నన్ను ఆ డిపార్ట్‌మెంట్‌కి కో- ఆర్డినేటర్‌గా నియమిస్తూ మూడు నెలలు ట్రైనింగై రమ్మని బోంబే తరుముతున్నాడు మా ఆరెమ్. వారం రోజుల్లో నేను బయల్దేరాలి" పెళ్లయ్యాక వాళ్లు ఎప్పుడూ ఒకర్ని విడిచి ఒకరు వుండ లేదింత వరకూ. అందుకే.. అది వినగానే ఆమె మనసులోనూ దిగులు చోటుచేసుకుంది.

అభిలాష్‌కి కావ్య అంటే తగని పిచ్చి! ఎంత విపరీతమైన పిచ్చంటే.. ఒక్క రాత్రి కూడా భార్య పక్కలో లేకుంటే నిద్ర పట్టదు అతనికి! (భార్య పక్కలో వున్నా నిద్ర పోడు. ఆమెను పోనివ్వడు. అది వేరే విషయం) ఆఖరికి "మెన్‌స్ట్రుయేషన్ మూడు రోజు"ల్నీ కూడా 'త్యాగం' చేయకూడదన్నది అతని సిద్ధాంతం!! అందుకే అతనికీ బోంబే ట్రైనింగ్ "నైట్‌మేరిష్"గా వుంది!!

* * *

బొంబాయి-

భార్యని వదల్లేక వదల్లేక ఇక్కడికొచ్చాడే గానీ.. అభిలాష్‌కి మనసంతా కావ్యమీదే వుంది. ట్రైనింగ్ క్లాసుల్లో చెప్పేవి బుర్రకెక్కడం లేదు. ఓ సాయంత్రం.. దాదాభాయ్ నౌరోజి రోడ్ వెంట నడుస్తుంటే ఓ షాపువాడు...

"క్యా మాంగ్‌తా సాబ్? ఇంపోర్టెడ్? ఇండియన్? ఫిల్మ్ స్టార్స్? యానిమల్?" అంటూ పలకరించేసరికి, అభిలాష్‌కి క్షణం సేపు ఏమీ అర్థం కాలేదు. ఆ వీడియో క్యాసెట్ల మీది 'బొమ్మల్నీ' చూడగానే ఒంట్లో నరాలు జివ్వుమన్నాయి. అప్పుడర్థమైంది - అక్కడ అంత బహిరంగంగా అమ్మబడుతున్నవి బూతు సినిమాల వీడియో క్యాసెట్లని! స్వీడిష్ వీడియోలు బావుంటాయని ఎక్కడో చదివిన గుర్తు. ట్రైనింగ్ సెంటర్‌కి వచ్చాక కూడా వీడియోల ఆలోచన మనసులోంచి చెరగలేదు. భార్యను వదిలి అప్పటికి రెండు నెలలు ధాటింది. పేరుకుపోయిన నరాల కోరిక గోదారి వరదై ఉరకలెత్తుతోంది ఒంట్లో! ట్రైనింగ్‌కి వచ్చిన మరో ఇద్దరు కొలీగ్స్ ప్రోద్బలంతో మహాత్మాగాంధీ రోడ్లో రహస్యంగా నడపబడుతున్న ఓ చిన్న వీడియో థియేటర్లో 'చంపాబాయ్' అనే మరాఠీ బ్లూ సినిమా చూశాడొక రోజు. అంతే! అప్పట్నుంచి అతని పరిస్థితి మరీ 'విషమించింది'. ఎప్పుడెప్పుడు కావ్యను చేరుకుందామా అన్న తహతహతో రాత్రులు నిద్ర వుండేది కాదు. భార్యని వూహించుకుంటూ దిండును నలిపేశాడు. మూడు నెలలూ గడిచేసరికి ఆ దిండు పూర్తిగా పీలికలైపోయింది!!

* * *

ట్రైన్ వైజాగ్ వైపు దూసుకుపోతూంది.

కళ్లెప్పుడు మూస్తావు తాతయ్యా



"ఎందుకురా నా కళ్లు మూస్తున్నావు?"

"అది కాదు తాతయ్యా! నువ్వు కళ్ళు మూస్తే బోలెడంత డబ్బు, ఆస్తి వస్తుందని నాన్నగారు అంటేనూ...!"

— షేక్ కరీముల్లా (బాపట్ల)




ఎయిర్‌కండిషన్డ్ కోచ్‌లో పై బెర్త్ మీద బోర్లా పడుకుని ఆలోచిస్తున్నాడు అభిలాష్. మూడు నెలల విరహం ఇంకొన్ని గంటల్లో పటాపంచలవ్వబోతుందన్న ఆలోచన అతనికి థ్రిల్లింగ్‌గా వుంది. 'ఎంత ఎంత ఎడమైతే అంత తీపి కలయిక' అన్న కవి మాటల్లో నిజమెంతో తేల్చుకోవాలి. ట్రైన్ వైజాగ్ చేరింది. ఇంట్లో కదుగు పెట్టగానే బ్యాగేజ్‌ని గోడకాన్చి "కావ్యా" అంటూ గట్టిగా పిలిచాడు అభిలాష్. వంట గదిలో ఏదో తాళింపు వేస్తున్న కావ్య భర్త పిలుపు విని చెంగుచెంగున పరిగెత్తుతూ వచ్చి అతని చేతుల్లో వాలిపోయింది గువ్వలా! అంతే! లోడ్ చేసిన రివాల్వర్ లాంటి అతని కోరికల ట్రిగ్గర్ మీద 'వత్తిడి' మొదలైంది! ఇద్దరి పెదాలు ముడిపడ్డాయ్. ఎముకలు విరుగుతా యేమోనన్నంత బలంగా కసికసిగా ఆమెను కౌగిలిలో బంధించి అలాగే నడిపిస్తూ బెడ్ మీద వాల్చాడు. ఆమె నోటి అంచుల్లో అతని నాలుక ఏవో కొత్త రుచుల్ని 'ఎక్స్‌ప్లోర్' చేస్తోంది. ఆమె శరీరంలోని ప్రతి భాగమూ అతని శరీరం క్రింద పువ్వులా నలుగుతోంది. "కావ్యా మై డాళింగ్.. అయ్ మిస్డ్ యు ఎలాట్".

అతని ఊపిరి సెగలు, ఆమె మెడ వొంపుల్లో వెచ్చగ తగులుతున్నాయి. ఎప్పుడు ఎలా చేశాడో ఆమే తెలుసుకోలేనంత సుతారంగా అన్‌డ్రస్ చేసేశాడామెను.

"ఈ రాత్రి తెల్లవారదు కావ్యా. ఉదయించడం మానెయ్యమని సూర్యుడికి వినతి పత్రం సబ్మిట్ చేశాను. మన్మధుడికే మతి పోగొట్టాలి మనం. మనల్ని చూసి అతగాడు కొత్త రొమాన్స్ పాఠాలు నేర్చుకోవాలి. సరికొత్త శృంగార కావ్యాలకి మనం 'ఆథర్స్' మవ్వాలి. ఓకే? మూడు నెలలుగా మనం మిస్సయిన ఎక్‌స్టసీని ఈ ఒక్క రాత్రిలో దోచేసుకుందాం కమాన్.."

ఆమే చేతులు అభిలాష్ వీపులోకి చొచ్చుకు పోతున్నాయ్. వాళ్ళ కలయిక మృదువుగా, అంటీ అంటనట్లుగా సున్నితంగా లేదు. శరీరాలు చిట్లిపోతాయేమోనన్నంతగా వైల్డ్‌గా, వయొలెంట్‌గా వుంది! శృతి మించకుంటే 'వయొలెన్స్' కూడా ఒక్కోసారి సెక్స్‌లో ఆహ్లాదకరంగానే వుంటుందన్న సంగతి వాళ్లిద్దరికీ అనుభవపూర్వకంగాతెల్సు. వంటగదిలోని తాళింపు మాడిపోతున్న వాసన! క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా మారుతున్నాయ్. ఉన్నట్టుండి ఏదో పెళ్లున విరిగిన చప్పుడు! క్షణం సేపు తుళ్లిపడి ఒకర్నొకరు చూసుకున్నారు.

ఆ తర్వాత తెరలు తెరలుగా నవ్వు!!

విరిగిన పట్టె మంచం వాళ్లిద్దర్నీ చూసి 'ఔరా' అంటూ ముక్కున వేలేసుకుని ఆశ్చర్యపోతూంది!! నడుం మీద నొప్పిగా అనిపించి కళ్లు విప్పి చూశాడు అభిలాష్. ఆశ్చర్యం! తను బెర్త్ మీద లేదు. అక్కడ్నుంచి తను క్రింద పడ్డాడా? మైగాడ్ .. అంటే అదంతా కలేనా? బండి ఇంకా వైజాగ్ చేరలేదా? అదంతా అతని కలేనన్న సంగతి నిర్ధారణ చేస్తున్నట్టుగా ఆ ఎలిక్ట్రిక్ ట్రైన్ ఓసారి గట్టిగా కూసింది!!

* * *

వైజాగ్ రైల్వే స్టేషన్.

ప్లాట్‌ఫారం మీద జనాన్ని తోసుకుంటూ దాదాపు పరిగెత్తుతున్నంత వేగంగా నడుస్తూ స్టేషన్ బైటికొచ్చాడు అభిలాష్. ఆటోవాడికి ఇంటి అడ్రస్ చెప్పి ఎక్కి కూర్చున్నాడు. బోంబే జుహూ బీచ్‌లోని పడుచు జంటల బహిరంగ ముద్దులు, మరాఠీ పోర్న్ మూవీలోని శృంగారం.. కళ్లముందు కదుల్తోంది అతనికి. కోరికలతో మరుగుతున్న అతని శరీరం - టార్గెట్‌ని చేరబోయే ఎక్కుపెట్టిన విల్లులా వుంది. మూడు నెలలుగా తీరని ఆ ఆకలి - విజృంభించ బోతున్న ప్రళయంలా.. ఏ క్షణాన్నైనా విస్ఫోటనం చెందబోయే "ఎక్స్‌ప్లోజివ్"లా వుంది!!

ఇంట్లో కదుగు పెడ్తూనే చేతిలోని సూట్‌కేస్‌నీ, భుజానికున్న లెదర్ బ్యాగ్‌నీ కింద పడేసి "కావ్యా" అంటూ కేక పెట్టాడు. మూడు నెల్ల సుదీర్ఘ విరహతాపం చల్లారబోతున్న క్షణాలు దగ్గరయ్యాయన్న ఎగ్జైట్‌మెంట్‌తో అతని గుండె ఎగసి ఎగసి పడ్తోంది. సరిగ్గా ఆ సమయానికి పడగ్గదిలో బెడ్ మీది దిండు గలీబుల్ని మార్చుతోంది కావ్య. భర్త గొంతు విని వెనక్కు తిరగబోయే లోపే రెండు బలమైన చేతులు ఆమెను ఒడిసి పట్టేసు కున్నాయి వెనుక నించి. సుపరిచితమైన సుమధుర స్పర్శ! నవ్వుతూ భర్తవైపు తిరిగి "అభీ" అంది. అతని పెదవులు భార్య నోటిని 'ఆక్యుపై' చేశాయి. రెండు చేతుల్తోనూ గట్టిగా ఆమెను కౌగిలించుకోబోయాడు. అంతే!


క్యాడ్‌బరీస్ చాక్లెట్ తినాలని ఎంతో ఆశగా, ఆత్రంగా దాని రేపర్ తెరిస్తే అందులో చాక్‌లెట్‌కి బదులుగా ఏదో మట్టి సుద్ద కనిపించగానే ఆరేళ్ల పిల్లాడికి కలిగే నిరాశ లాంటి భావం! దారుణమైన డిసప్పాయింట్‌మెంట్!!

పలుచగా, చిగురుటాకులా, నాజూకుగా మెరిసే పట్టు లాంటి కావ్య పొత్తికడుపు ఇప్పుడు ఎత్తుగా 'బరువుగా'! కౌగిలింతలకి 'అడ్డు'గా!!

నీరసం నిలువెల్లా ఆవరించిందతన్ని! భర్త ముఖంలోని భావాలు చదివి టీజింగ్‌గా నవ్వుతూ కావ్య అంది -

"లోడెడ్ గన్ లా ఆవేశంగా ఏదేదో చేసెయ్యాలనుకుని వచ్చి వుంటారు కదూ పాపం?? రొమాన్స్ కథాకళిని ఎడాపెడా ప్రదర్శించేయడాలూ, వెరైటీ నావల్టీ అంటూ నాచేత 'జిమ్నాస్టిక్స్' చేయించడాలూ- ఇంక అవేవీ కుదరవు సార్. 'రిస్క్' తీసుకుంటే ఇక్కడ పెరుగుతున్న మన 'బుల్లి హీరో'కి డేంజర్! మీ సెక్సెమోషన్స్‌కి వీడొక స్పీడ్ బ్రేకర్!! కొన్నాళ్లపాటు ఉపవాసం తప్పదు మీకు"

ఊహించని ఆ షాక్‌కి అభిలాష్‌లోని ఆవేశం పూర్తిగా చల్లారిపోయింది. గాలి తీసిన బెలూన్‌లా ఐపోయాడు. అంతలోనే అపురూపమైన భావనేదో మనసులో అలలా కదిలి తన ఆవేశానికడ్డుపడిన ఆ 'స్పీడ్ బ్రేకర్'ని వేళ్లతో మృదువుగా నిమురుతూ.. "ఏరా హీరో! నాకీ ఉపవాసాల శిక్ష ఎప్పుడు రద్దు చేస్తావు? మీ డాడీ మీద కాస్త దయచూపి త్వరగా మా వాళ్ళో వాలవోయ్" అన్నాడు అభిలాష్!!




"మీ అత్తగారు చనిపోయారట ఎలా పోయారొదివా?"

"ఆవిడ లోగుట్టు మనిషి. పోయేటప్పుడు కూడా ఎలా పోతున్నారో చెప్పలేదు." — షేక్ కరీముల్లా (బాపట్ల)